VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ డిసెంబర్ 19 గురువారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 148

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## భారాస.. ప్రజల వైపా? అదానీ-ప్రధాని వైపా?

అరెస్ట్‌ల నుంచి తప్పించుకోవడానికి భాజపాకు భారాస లొంగిపోయింది. అందుకే అదానీకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. భారాస.. ప్రజల వైపా? అదానీ-ప్రధాని వైపా? అనేది తేల్చి చెప్పాలి. మోదీ-కేసీఆర్ వేర్వేరు కాదు.. ఇద్దరూ నాణేనికి బొమ్మాబొరుసు. భారాసకు చిత్తశుద్ధి ఉంటే అదానీ అవినీతిపై జేపీసీకి డిమాండ్ చేయాలి. ఆ పార్టీ కోరితే శాసనసభలో చర్చకు అనుమతిస్తాం. అదానీ అవినీతిపై జేపీసీ కోసం సభలో ఏకగ్రీవ తీర్మానం చేద్దాం. ప్రధాని అండగా నిలబడినా.. ప్రజాకోర్టులో అదానీని శిక్షించే వరకు పోరాడుతాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ఆదానీ అవినీతికి మోడీ ముసుగు

- అవినీతిపై చర్యకు ప్రధాని వెనకడుగు
- ఆదానీ అవినీతిపై జెపిసి వేయాల్సిందే
- అవసరమైతే రాష్ట్రపతి భవన్ ముందూ ధర్నా
- హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా
- రాజ్‌భవన్ ముందు ధర్నాకు దిగిన ప్రభుత్వ పెద్దలు

ధర్నాలో సిఎం రేవంత్, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు

2లో..

అదానీ ఇష్యూ, మణిపూర్ అల్లర్ల విషయంలో ప్రధాని మోడీ మౌనాన్ని నిరసిస్తూ ఏఐసీపీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా ఆందోళనలకు దిగామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు దీనిలో పాల్గొన్నారు.

# అమిత్ షా వ్యాఖ్యలపై కాంగ్రెస్ భగ్గు



పార్లమెంట్ ఆవరణ ముందు అంబేద్కర్ చిత్రాలతో నిరసన

న్యూఢిల్లీ: కేంద్ర హోం మంత్రి అమిత్‌షా క్షమాపణలు చెప్పాలంటూ ప్రతిపక్ష కూటమి ఇండియా బ్లాక్ బుధవారం పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టింది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక సహా పలువురు ఎంపిలు ఈ నిరసనలో పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటాలతో చేబూని, జై భీమ్, అమిత్‌షా క్షమాపణలు చెప్పాల్సిందే అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్, వామపక్షాలతో పాటు ఆర్‌జెడి, డిఎంకె, ఆప్ పార్టీలు ఆందోళన చేపట్టాయి. మనుస్మృతిని విశ్వసించే వారు అంబేద్కర్‌తో విభేదిస్తారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కూడా అమిత్‌షాపైవిరుచుకుపడ్డారు. హోం మంత్రి బాబాసాహెబ్‌ను అవమానించడం ద్వారా బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్ జాతీయ పతాకానికి వ్యతిరేకమని, వారి పూర్వీకులు ఆశోక చక్రాన్ని వ్యతిరేకించారని మరోసారి రుజువైంది. భారత రాజ్యాంగానికి బదులు మనుస్మృతిని తొలిరోజు నుండే అమలు చేయాలని సంఘ్‌పరివార్ భావిస్తోందని అన్నారు. 'నాలాంటి కోట్లాది మంది ప్రజలకు అంబేద్కర్ భగవంతుడి కంటే తక్కువేమీ కాదు. దళితులు, గిరిజనులు, మైనారిటీలు, వెనుకబడిన తరగతులు , పేదలకు ఆయన ఎప్పటికీ గొప్పవాడేనని బిజెపి నేతలు అర్థం చేసుకోవాలి' ఖర్గే ఎక్స్‌లో పేర్కొన్నారు. మంగళవారం రాజ్యసభలో చర్చ నేపథ్యంలో అంబేద్కర్‌ను ప్రస్తావిస్తూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతోన్న సంగతి తెలిసిందే. హోంమంత్రి వ్యాఖ్యలను విపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. అంబేద్కర్ చిత్రాలు ప్రదర్శిస్తూ పార్లమెంట్ ప్రాంగణంలో ఎంపీలు నిరసన తెలిపారు. అలాగే అమిత్ షా రాజీనామాను డిమాండ్ చేశాయి. ఆ నిరసనల్లో రాహుల్ గాంధీ కూడా పాల్గొన్నారు.



2లో..

## మరో ఉచిత పథకానికి ఆప్ హామీ

### సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్య సేవలు అందిస్తాం

ఎన్నికల ముందు ఆప్ అధినేత కేజ్రీవాల్ ప్రకటన

## మూసీ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు

పదేళ్ల పాలనలో ఏనాడూ ప్రపంచ బ్యాంకును ఆశ్రయించలే

బ్యాంకుల ముందు మోకరిల్లుతున్న సీఎం రేవంత్ : ఎమ్మెల్సీ కవిత



2లో..

# ఆటోల్లో అసెంబ్లీకి..!

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

'అదానీ వ్యవహారంలో' సీఎం వ్యాఖ్యలపై మెరుపు నిరసన

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై రోజుకో రూపంలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బుధవారం ఖాకీ చొక్కాలతో అసెంబ్లీకి వచ్చారు. ఆదర్శ్ నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు ఉదయం 9.30కు చేరుకున్న నేతలు ఖాకీ చొక్కాలు ధరించి ఆటోల్లో అసెంబ్లీకి బయలుదేరారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, బండారి లక్ష్మారెడ్డి స్వయంగా ఆటోలు నడిపారు.

మార్గంమధ్యలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తన వాహనాన్ని ఆపి నిరసన తీరు బాగుంది అంటూ వీడియో తీసుకున్నారు. కాగా బీఆర్ఎస్ జెండాలతో కూడిన ఆటోలతో పలువురు ఆటో కార్మికులు కేటీఆర్ నడుపుతున్న ఆటోను అనుసరిస్తూ అసెంబ్లీ వద్దకు చేరుకున్నారు. ప్రవేశ ద్వారం వద్ద ఆటోలను పోలీసులు అడ్డుకోవడంతో ఎమ్మెల్యేలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ సభకు వచ్చారు. అంతకుముందు




ఆదర్శనగర్ క్వార్టర్స్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలేమయ్యాయి?

'అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 8 లక్షల మంది ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 93 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యకు పాల్పడ్డారు. వీరి జాబితాను గత అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రభుత్వానికి ఇచ్చినా స్పందించడం లేదు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఆటో డ్రైవర్లకు ఏటా రూ.12 వేలు ఇవ్వడంతో పాటు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి..'అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్మిక విభాగం నేతలు ఆటో డ్రైవర్ల సమస్యలతో కూడిన జాబితాను కేటీఆర్‌కు అందజేశారు.

ఇలావుండగా ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలు, హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యంపై బీఆర్ఎస్ శాసనసభా పక్షం అసెంబ్లీలో వాయిదా తీర్మానం ఇచ్చింది.

అదానీతో ఒప్పందాలు రద్దు చేసుకోవాలి

కాంగ్రెస్ చలో రాజ్‌భవన్ సందర్భంగా బీఆర్ఎస్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నిరసనకు దిగింది. సభ విరామ సమయంలో హరీశ్‌రావు నేతృత్వంలో లాబీలోని బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయం నుంచి ఒక్కసారిగా బయటకు వచ్చిన ఆ పార్టీ ఎమ్మెల్యేలు అదానీ, రేవంత్‌రెడ్డి కలిసి ఉన్న ఫొటోలను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. 'గల్లీలో దోస్తీ.. ఢిల్లీలో కుస్తీ, అదానీ..సీఎం భాయ్..భాయ్'అంటూ నినదించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్దకు చేరుకుని, అదానీతో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న రూ.12,400 కోట్ల ఒప్పందాలు రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు.

## లోటుపాట్లు సరిచేసుకుంటాం

అక్రమార్కులను వదిలేది లేదు.

5 నెలల్లో 200 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం

హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి



2లో..

## ఆదానీ గురించి మాట్లాడే అర్హత రేవంత్‌కు లేదు



2లో..

గురివింద చందంగా కాంగ్రెస్ వ్యవహారం

సీఎం ధర్నా చేయడం దారుణం: కిషన్ రెడ్డి

వేగుచుక్క

## లోటుపాట్లు సరిచేసుకుంటాం



**హైదరాబాద్:** లోటుపాట్లు ఏమైనా ఉంటే వాటిని సవరించుకొని మరింత నిబద్ధతతో హైడ్రా పనిచేస్తోందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. వివిధ సందర్భాలలో కోర్టులు ఇచ్చిన తీర్పులకు లోబడి హైడ్రా ముందుకు వెళ్తోంది. ప్రభుత్వం దిశానిర్దేశం మేరకు హైడ్రా పని చేస్తుంది. హైడ్రాను బలోపేతం చేయడానికి ప్రభుత్వం పలు అధికారాలను కట్టబెట్టింది. సాంకేతికంగా కూడా మరింత బలంగా తయారవుతుంది. గత 5 నెలల్లో హైడ్రా దాదాపు 200 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కీలక ప్రకటన చేసింది. హైడ్రా ఏర్పడక ముందు అనుమతిచ్చిన ఏ కట్టడాలనూ హైడ్రా కూల్చదని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. 'అనుమతి లేకుండా కట్టిన నివాస గృహాలు జులై 2024కి సిద్ధమై, వాటిలో నివాసం ఉంటే హైడ్రా కూల్చదు. ఎఫ్‌టీఎల్‌లో అనుమతులు లేకుండా కట్టిన వాణిజ్య, వ్యాపార కట్టడాలను మాత్రం కూల్చక తప్పదు. గతంలో అనుమతులు ఇచ్చి తరువాత రద్దు చేస్తే అవి అక్రమ కట్టడాలే అవుతాయి. అనుమతులు ర్దదైనా నిర్మాణాలు జరుగుతుంటే అక్రమ కట్టడాలుగానే పరిగణిస్తాం అన్నారు.

పేదలను ముందు పెట్టి వెనుక నుంచి చక్రం తిప్పుతున్న ల్యాండ్ గ్రాబర్స్ చర్యలను హైడ్రా తీవ్రంగా పరిగణిస్తుంది. మల్లంపేట కొత్వాల్ చెరువు, అమీన్‌పూర్‌లో కూల్చివేసినవి అక్రమ కట్టడాలే. ఎఫ్‌టీఎల్ మార్కింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నాం. కాలనీ సంక్షేమ సంఘాలు, ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు హైడ్రా ప్రాధాన్యత ఇస్తుంది. 12 చెరువుల్లో కూల్చివేతలు చేపట్టాం.. చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వానికి నివేదించాం. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వెంటనే పనులు మొదలు పెడతాం. 5 నెలల అనుభవాల నుంచి హైడ్రా అనేక అంశాలపై స్పష్టమైన వైఖరితో ముందుకెళ్తోంది.

# అంబేడ్కర్‌ను అవమానించిందే కాంగ్రెస్



**న్యూఢిల్లీ:** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా అవమానించారంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న క్రమంలో...తాజాగా దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. అంబేడ్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టేందుకు షెడ్యూల్ కులాలు, తెగలను కించపరిచేందుకు కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేసిందో ప్రజలంతా చూశారని పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 'కొన్నేళ్ల పాటు కాంగ్రెస్ సాగించిన అరాచకాలు, ముఖ్యంగా అంబేడ్కర్‌ను అవమానించిన తీరును ఇప్పుడు చెప్పే అబద్దాలతో వారు దాచలేరు. అలా అనుకుంటే వారు పెద్ద పొరబాటు చేసినట్లే. ఎస్సీ, ఎస్టీ వర్గాలను కించపరిచేందుకు రాజవంశం నేతృత్వంలోని ఒక పార్టీ చేసిన ప్రయత్నాలను దేశ ప్రజలంతా చూశారు. మనం ఇలా ఉండటానికి అంబేడ్కరే కారణం. గత దశాబ్దకాలంగా ఆయన ఆశయాన్ని నెరవేర్చేందుకు మా ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేసింది. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని బలోపేతం చేయడం, స్వచ్ఛ భారత్, పీఎం ఆవాస్ యోజన వంటి ప్రధాన కార్యక్రమాలు ప్రతిఒక్కరికీ ఉపయోగపడ్డాయి. అంబేడ్కర్‌తో అనుబంధం ఉన్న ఐదు ప్రసిద్ధ ప్రదేశాలైన పంచతీర్థాన్ని అభివృద్ధి చేసేందుకు మా ప్రభుత్వమే కృషి చేసింది. దశాబ్దాలుగా చైత్య భూమికి సంబంధించిన పెండింగ్ లో ఉన్న భూ సమస్యను మా ప్రభుత్వమే పరిష్కరించింది. నేను అక్కడ ప్రార్థనకు వెళ్లాను. అంబేడ్కర్ తన చివరి ఏడాదిలో గడిపిన ఢిల్లీలోని 26 అలీపూర్ రోడ్డును మేము అభివృద్ధి చేశాం. లండన్ లో ఆయన నివసించిన ఇంటిని మా ప్రభుత్వమే కొనుగోలు చేసింది. ఆయన్ను సంపూర్ణంగా గౌరవిస్తుంది మేమే. పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా మాట్లాడి కాంగ్రెస్ చీకటి చరిత్రను బయటపెట్టారు. ఆయన మాట్లాడిన వాస్తవాలను చూసి వారు సైతం ఉలిక్కిపడటంతో పాటు ఆశ్చర్యపోయారు. అందుకే ఇప్పుడు వారు నాటకాలాడుతున్నారు. కానీ, ప్రజలకు నిజం తెలుసు' అని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంటులో షా మాట్లాడిన వీడియోను ఆయన పంచుకున్నారు. రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా మాట్లాడిన అమిత్ షా అంబేడ్కర్ ను ఉద్దేశిస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. దీనిపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. షా దళితులను అవమానించారంటూ కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు ఆరోపించాయి. బుధవారం పార్లమెంటు ఆవరణలో అంబేడ్కర్ ఫొటో

## మూడేళ్లలో అమరావతి నిర్మానం పూర్తి

నగరపాలక సంస్థ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. గత ఆరు నెలలుగా రాష్ట్రంలోని
మున్సిపాలిటీల్లో పరిపాలన గాడిలో పెట్టామని అన్నారు. రాజధాని అమరావతిలో రానున్న మూడేళ్లలో ఐదు ఐకానిక్ టవర్లు.. 250 మీటర్ల ఎత్తులో అసెంబ్లీ భవనం.. హైకోర్టు సహా.. అధికారుల నివాసాలు.. ట్రంక్ రోడ్లు పూర్తి చేస్తామని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. ఇక, నగర పాలక సంస్థ, ఇండియన్ ఆయిల్ కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేసి నిర్వహించనున్న ఫిల్లింగ్ స్టేషన్ ఇతర కార్పొరేషన్లకు స్ఫూర్తిదాయకమని అన్నారు మంత్రి నారాయణ.. రాజమహేంద్రవరంలో నూతనంగా ప్రారంభించుకున్న పెట్రోల్ బంకును స్ఫూర్తిదాయంగా తీసుకొని.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీ పరిధిలో పెట్రోల్ బంకులు ఏర్పాటు కార్యాచరణ ప్రణాళికలు ఏర్పాటు చేయటం జరుగుతుంది. గత ప్రభుత్వం టాక్స్ లను ఎన్నోసార్లు పెంచారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు సంబంధించి వినియోగిస్తున్న వాహనాల ఆయిల్స్ ప్రతి నెలా రూ.25.54 లక్షలు ఖర్చు చేస్తున్నాం. ఆర్ఎమ్సీ ద్వారా ఐఒసిఎల్ సౌజన్యంతో పెట్రోల్ బంకు ఏర్పాటు వలన ఖర్చు ఆదా అవుతుంది. ఈ పెట్రోల్ బంకు నిర్మాణానికి నగరపాలక సంస్థ అందుకు అవసరమయ్యే స్థలాన్ని అందించింది. ఈ బంక్ ఏర్పాటు ద్వారా రోజుకు రు.3 లక్ష రూపాయలు టర్నోవర్ జరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి నారాయణ వెల్లడించారు.

## అదానీ వ్యవహారంపై జేపీసీతో విచారణ చేపట్టండి

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మధ్య ముడుపుల వ్యవహారంపై నిజానిజాలు నిగ్గు తేల్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. స్వయంగా ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌కి అదానీ గ్రూప్ రూ.1,750 కోట్లు లంచం ఇచ్చారని అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ నివేదిక ఇస్తే.. కేంద్రంలో మోడీ కానీ.. రాష్ట్రంలో చంద్రబాబు కనీసం నోరు విప్పడం లేదంటూ వైఎస్ షర్మిల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీనిపై విచారణ సైతం జరిపించడం లేదన్నారు. అదానీ మీద ఈగ కూడా వాలనివ్వడం లేదని కేంద్ర ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. ప్రపంచం ముంగిట దేశం పరువు, ఖ్యాతిని అదానీ తీస్తే..
ఆయన వద్ద లంచాలు తీసుకొని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పరువు తీశారని మండిపడ్డారు. స్వలాభం కోసం విద్యుత్‌ను అధిక ధరకు కొనుగోలు చేసి.. జనం నెత్తిన రూ.1.50 లక్షల కోట్ల భారం వేశారని ఆరోపించారు. ఇదో పెద్ద కుంభకోణమంటూ గతంలో తెలుగుదేశం పార్టీ తీవ్ర ఆరోపణలు చేసిందని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ప్రధాని మోదీకి, అదానీకి భయపడి టీడీపీ మౌనం పాటిస్తోందన్నారు. లంచం ఆరోపణలు వెల్లువెత్తినా..
గౌతమ్ అదానీ వ్యవహారంలో కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. అందుకు నిరసనగా ఛలో రాజ్‌భవన్ కార్యక్రమం చేపట్టాలని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఏఐసీసీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సారథ్యంలో జరిగిన ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఇక పక్క రాష్ట్రం తెలంగాణలో సైతం ఛలో రాజ్ భవన్ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ సహచరులు సైతం హాజరయ్యారు.

# మూసీ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు

హైదరాబాద్: మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు సమాధానాలు చెబుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. పదేండ్లలో బీఆర్ఎస్ హయాంలో రుణం కోసం ఏనాడూ ప్రపంచ బ్యాంకును ఆశ్రయించలేదని పేర్కొన్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ప్రపంచ బ్యాంకు ముందు మోకరిల్లుతున్నారని విమర్శించారు. ఈ మేరకు మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై కల్వకుంట్ల కవిత కీలక విషయాలను బయటపెట్టారు. మూసీ పరివాహక ప్రాంతంలో పేద ప్రజల నుంచి భూములు లాక్కొని ప్రపంచ బ్యాంకుకు తాకట్టు పెట్టి రియల్ ఎస్టేట్ చేయాలని అనుకుంటున్నారని కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఈ మేరకు ప్రపంచ బ్యాంకుకు సెప్టెంబర్ 19వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించిందని అన్నారు. ఆ ప్రతిపాదనల్లో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అని స్పష్టంగా రాసి ఉందని తెలిపారు. కానీ మంత్రి శ్రీధర్‌బాబు మాత్రం మూసీ ప్రాజెక్టు కాదు.. మురుగునీటి శుద్ధికి సంబంధించి ప్రపంచ బ్యాంకు రుణాన్ని




కోరామని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై ప్రభుత్వం తప్పుడు సమాధానాలు చెబుతోందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో రుణం కోసం ప్రపంచ బ్యాంకును ఆశ్రయించలేదని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను, హైదరాబాద్‌ను ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచ బ్యాంకు ముందు రేవంత్ రెడ్డి మోకరిల్లుతున్నారని ధ్వజమెత్తారు. మూసీ పరివాహక ప్రాంతంలో పేద ప్రజల నుంచి భూములు లాక్కొని ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెట్టి రియల్ ఎస్టేట్ చేయాలని అనుకుంటున్నారని స్పష్టం చేశారు. "ప్రపంచ బ్యాంకుకు కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 19న ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ప్రతిపాదనల్లో స్పష్టంగా మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ ప్రాజెక్టు అని స్పష్టం రాసుంది. కానీ మంత్రి
శ్రీధర్ బాబు మాత్రం మూసీ ప్రాజెక్టు కాదు మరుగునీటి శుద్ధికి సంబంధించి ప్రపంచ బ్యాంకు రుణాన్ని కోరామని తప్పుడు విషయం చెప్పారు. రియల్ ఎస్టేట్, ల్యాండ్ పూలింగ్ చేసి పెద్ద పెద్ద భవంతులు కడుతామని ప్రతిపాదనల్లో స్పష్టంగా పేర్కొంది. డీపీఆర్ లు ఉన్నాయని ప్రపంచ బ్యాంకుకు రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసింది. కానీ ప్రభుత్వం మాత్రం శాసన మండలిలో డీపీఆర్ లు లేవని చెప్పింది. డీపీఆర్ తయారు కాలేదని డిసెంబరు 17న చెప్పిన ప్రభుత్వం డీపీఆర్ ఉందని ప్రపంచ బ్యాంకుకు సెప్టెంబరు 19న తెలియజేసింది. అంతేకాకుండా, ప్రపంచ బ్యాంకుకు ప్రతిపాదనలు పంపిన తర్వాత అక్టోబరులో డీపీఆర్ తయారీకి కాన్సార్షియంను ప్రభుత్వం నియమించింది." అని వెల్లడించారు.

## ఆదానీ గురించి మాట్లాడే అర్హత రేవంత్‌కు లేదు



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తన మంత్రివర్గ సహచరులతో పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి హైదరాబాద్ రాజ్ భవన్ ముందు ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి వ్యవహారం గురివింద గింజ సామెతను తలపిస్తోందని.. అదానీ అంశంపై మాట్లాడే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. రూ.100 కోట్లు అదానీ కంపెనీ నుంచి సీఎస్ఆర్ ఫండ్స్ రూపంలో తీసుకుని ఒప్పందాలు తీసుకున్నారని.. ఎందుకోసం రూ. 100 కోట్ల సహాయం అడిగారో, ఎందుకు కలిసి ఫొటోలు దిగారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వందకోట్ల రూపాయలను స్కిల్ యూనివర్సిటీకి ఖర్చు పెట్టేందుకు ఒప్పందం చేసుకున్నప్పుడు గుర్తులేదా అంటూ ప్రశ్నించారు. వందకోట్ల సహాయం ఎందుకు అడిగారు? ఎందుకు ఇస్తామన్నారు?.. ఇవన్నీ ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని సవాల్ చేస్తున్నా.. రేవంత్ అయినా రాహుల్ గాంధీ అయినా.. ఏ ప్రాతిపదికన అదానీ మీద చర్యలు తీసుకోవాలో చెప్పాలని ప్రశ్నించారు. ఒక సాక్ష్యం చూపిస్తారా అంటూ సవాల్ విసిరారు. మన మీడియా ముందు, న్యాయస్థానాల ముందు, ప్రజలముందు ఆధారాలు చూపించకుండా.. విమర్శలు చేయడం సరికాదన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఇటీవల వివిధ
రాష్ట్రాల ఎన్నికల్లో వరుసగా ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంటున్న పార్టీ.. ఇవాళ ఫ్రస్టేషన్‌లో అదానీ మాట మాట్లాడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం పొరపాటు చేసిందని, కేంద్రం అవకతవకలకు పాల్పడిందని కాంగ్రెస్ పార్టీ ఇవాళ నిరూపించగలదా అంటూ ప్రశ్నలు గుప్పించారు. మాటమీద నిలబడే సత్తాలేక.. ఇవాళ విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదిగా సరైన పాలన లేదని.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి మీద విచారణ లేదని కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా అన్నిరకాల వైఫల్యంతో.. 12 ఏళ్లలో రావాల్సిన ప్రజావ్యతిరేకతను 12 నెలల్లోనే కూడగట్టుకున్నారన్నారు. ఇవాళ కేంద్ర ప్రభుత్వం మీద, మోడీ మీద వ్యక్తిగత విమర్శలు చేస్తూ.. రేవంత్ రెడ్డి ధర్నా చేయడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వైపే ఉన్నారని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ దోస్తులేనంటూ కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతే.. మళ్లీ బీఆర్ఎస్ పార్టీయే రావాలని కాంగ్రెస్ అధిష్టానం.. రేవంత్ రెడ్డిని హెచ్చరించిందా అంటూ కిషన్ రెడ్డి ఆరోపణలు చేశారు.అందుకే రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ పాట పాడుతున్నాడా అంటూ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ బొమ్మ బొరుసు లాంటి వ్యక్తులు అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. దొందూ దొందే అని.. ఈ రెండు పార్టీల పాలనకు తేడా లేదని అన్నారు. ప్రజలను వంచించడంలో తెలంగాణ సంపదను దోచుకోవడంలో, కుటుంబ పరిపాలన తీసుకురావడంలో, కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి తేడా లేదని విమర్శించారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో.. ఆ రెండు పార్టీల పనిచేసే తీరు ఒక్కటేనన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను మూకుమ్మడిగా.. ప్రజాతీర్పును అగౌరవపరిచిన పార్టీలు నాడు బీఆర్ఎస్, నేడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అంటూ తీవ్రంగా వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేను పీఏసీ ఛైర్మన్‌గా, ఎంపీ అభ్యర్థిగా.. కాంగ్రెస్ నియమించడం కంటే బలమైన దోస్తీ ఉంటుందా అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా కేసీఆర్ మారిస్తే.. రేవంత్ రెడ్డి మరింత దిగజారుస్తున్నాడని వ్యాఖ్యానించారు. ఎవరు, ఎప్పుడు అప్పులిస్తరో తెలుసుకునేందుకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసిన చరిత్ర రేవంత్ రెడ్డిదంటూ విమర్శింటారు.

## మరో ఉచిత పథకానికి ఆప్ హామీ



న్యూఢిల్లీ: ఇప్పటికే అనేక ఉచిత హామీలతో అదరగొడుతున్న ఆప్ అధినేత కేజ్రీవాల్ మరో హామీ గుప్పించారు. వచ్చే ఏడాది ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఆప్ కీలక హామీ ప్రకటించింది. ఢిల్లీలోని సీనియర్ సిటిజన్లు అందరికి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చింది. మరోసారి ఆప్ అధికారంలోకి వస్తే 60 ఏళు దాటిన వృద్ధులందరికీ ఉచిత వైద్యం అందించేలా 'సంజీవని యోజన' అమలు చేస్తామని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. 'వయో వృద్ధుల సంరక్షణ మా బాధ్యత. మీరెంతో కష్టపడి పనిచేసి దేశాన్ని ముందుకు తీసుకొచ్చారు' అన్నారు. సీనియర్ సిటిజన్లు అనారోగ్యానికి గురైతే వారి చికిత్సకు అయ్యే ఖర్చుకు గరిష్ఠ పరిమితి ఏమీ ఉండదని కేజ్రీవాల్ తెలిపారు. దీనిపై ఒకట్రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదల వుతుందని.. ఆప్ కార్యకర్తలే ఇళ్లకు వచ్చి రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు. వారు ఇచ్చే కార్డును జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో తాము అధికారంలోకి రాగానే.. ఈ ఉచిత చికిత్స విధానాన్ని అమలు చేస్తామన్నారు. మరోవైపు, ఢిల్లీ ఎన్నికల సన్నద్ధతపై సమీక్షించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఈ వారంలోనే సమావేశం నిర్వహించనుంది. ఈ క్రమంలో త్వరలోనే ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఆప్ 70 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఆప్ చీఫ్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ నుంచి పోటీ చేయనున్నారు.. సీఎం ఆతిశీ కల్కాజీ సీటు నుంచి బరిలో నిలవనున్నారు.

# ఆదానీ అవినీతికి మోడీ ముసుగు



హైదరాబాద్:భారత వ్యాపార వ్యవస్థలు అవినీతిలో కూరుకు పోయాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. వ్యాపారాలు చేయాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 75 ఏళ్లుగా దేశ ప్రతిష్ఠను పెంపొందించిందని చెప్పారు. అదానీ, ప్రధాని కలిసి దేశం పరువు తీశారని ఆరోపించారు. ప్రపంచ దేశాల ముందు భారత్ పరువును తాకట్టుపెట్టారని ఆక్షేపించారు. ఆదానీని ప్రధాని వెనకేసుకుని వచ్చినా, అమెరికా మాత్రం వదలదని హెచ్చరించారు. ఆదానీపై చర్యలకు ఢిల్లీలో కూడా ధర్నాకు వెనకాడబోమని సిఎం రేవంత్ హెచ్చరించారు. మణిపూర్ అల్లర్లు, అదానీపై వచ్చిన ఆర్థిక అవకతవకల ఆరోపణల అంశంలో కేంద్రం వైఖరికి నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు 'చలో రాజ్‌భవన్' చేపట్టారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ సమీపంలో సీఎం బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. 'అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయి. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎఫ్‌బీఐ నివేదించడంతో అక్కడి ప్రభుత్వం చర్యలకు పూనుకుంది. దేశం పరువును మంటగలిపిన అదానీపై విచారణ జరగాలి. దీనిపై విచారణకు జేపీసీ నేతృత్వం వహించాలి. అదానీ అవినీతిపై చర్చ, జేపీసీ వేసేందుకు కేంద్రం సిద్ధంగా లేదు. అలా చేస్తే అదానీ



జైలుకి వెళ్లాల్సి వస్తుంది. ఆయన్ను కాపాడేందుకు ప్రధాని మోదీ యత్నిస్తున్నారు. ఈ అంశంపై జేపీసీ వేయకపోతే రాష్ట్రపతి భవన్ వద్ద ధర్నా చేస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. 75 ఏళ్లు కష్టపడి దేశ ప్రతిష్టను కాంగ్రెస్ పెంచితే.. ప్రధాని మోడీ, ఆయన మిత్రుడు అదానీ కలిసి దేశ పరువు తీశారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్లస్ రోడ్ నుండి రాజ్ భవన్ వరకు కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున ర్యాలీ తీసి రాజ్ భవన్ రూట్‌లో బైఠాయించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వ్యాపారం చేసేందుకు బిలియనీర్ అదానీ లంచాలు ఇచ్చినట్లు అమెరికా దర్యాప్తు సంస్థలు తేల్చాయి.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిలదీశారు.. కానీ ప్రధాని మోడీ దీనిపై మౌనంగా ఉంటున్నారని అన్నారు. అదానీతో ప్రధాని మోడీకి లాలూచీ ఒప్పందం ఉందని.. అందుకే అదానీ కాపాడటానికి ఆయన ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు రాజ్ భవన్ ముట్టడించామని తెలిపారు. మా పోరాటం ఇక్కడితో ఆగదని.. అదానీ అంశంపై జేపీసీ ఏర్పాటు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రపతి భవన్ ముందు ధర్నా చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వమే ధర్నాలు చేయడం ఏంటని కొందరు ప్రశ్నిస్తున్నారు.. కానీ దేశ ప్రతిష్టను కాపాడుకోవడానికే రోడ్డుపై నిరసన తెలపాల్సి వచ్చిందన్నారు. పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపైనే నిరసన చేపడుతున్నామని స్పష్టం చేశారు. విధిలేని పరిస్థితుల్లోనే మేం ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి వచ్చిందని.. ముఖ్యమంత్రి ధర్నా చేస్తారా అని బీఆర్ఎస్ అంటోంది.. నేను ధర్నా చేయను.. మరీ వాళ్లు వచ్చి చేస్తారా
అని ప్రశ్నించారు. అదానీ అంశంపై బీఆర్ఎస్ వైఖరి ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పై అంటే అసెంబ్లీలో ఆదానీ అంశంపై చర్చించి తీర్మానం చేస్తామని అన్నారు. ప్రధాని మోడీ ఆశీస్సులతో ఆయన మిత్రుడు, బిలియనీర్ గౌతమ్ అదానీ దేశ సంపద దోచుకుంటున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని అదానీ దేశ ప్రజల సొమ్ము దోచుకుంటున్నారని ఆరోపించారు. అదానీ దేశ ప్రజలను సొమ్మును ఏ విధంగా దోచుకుంటున్నారు.. బ్యాంకులను ఓ విధంగా మోసం చేశారో హిండెన్ బర్గ్, అమెరికా న్యాయవాదులు చెప్పారని గుర్తు చేశారు.
అదానీ ఆర్థిక అవకతవకలపై పార్లమెంట్‌లో చర్చ కోసం కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఫైర్ అయ్యారు. కొన్ని నెలలుగా జాతుల మధ్య అల్లర్లతో మణిపూర్ అట్టుడికిపోతున్న మోడీ నోరు విప్పడం లేదని విమర్శించారు. ఈ క్రమంలోనే
అదానీ ఇష్యూ, మణిపూర్ అల్లర్ల విషయంలో ప్రధాని మోడీ మౌనాన్ని నిరసిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా ఆందోళనలకు దిగామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు దీనిలో పాల్గొన్నారు.
కేంద్ర ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ

# జల జీవన్ మిషన్
## ద్వారా ప్రతీ ఇంటికీ మంచినీరు



ఇచ్చినట్లు చెప్పారు. దీనిపై పల్స్ సర్వే చేస్తే 55.30 లక్షల మందికి మాత్రమే నీటి కుళాయిలు పెట్టినట్లు తేలిందన్నారు. ప్రతి జిల్లాలో నీటి సరఫరాకు ఉన్న ఇబ్బందులు, వనరులు తెలుసుకునేందుకు ఈ వర్క్ షాపు ఏర్పాటు చేశాం. మోడీ కలలను సాకారం చేసేలా ప్రతి ఇంటికి మంచి నీరు అందించాలి. ప్రతి వ్యక్తికి 55 లీటర్లు ఇచ్చేలా జల జీవన్ మిషన్ ద్వారా పనులు చేయండి. మానవతా దృక్పథంతో అందరూ కలిసి పనిచేయాలి. పైపు లైన్లు డిజైన్‌లు కూడా గందరగోళంగా ఉన్నాయి. గొయ్యి తవ్వి పైప్ లైన్ వేయడం తప్ప.. నీటి సరఫరాపై గత పాలకులు దృష్టి పెట్టలేదు. వీటికి శాశ్వతమైన పరిష్కారం చూడాలి... తాగునీటిని అందించాలి" అని అన్నారు.

## ఏడాదిలో ఎన్ని పనులు చేసినట్లు

**హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయ్యింది. అయితే ఆరు గ్యారెంటీలు అమలు కాలేదు. మంత్రుల మధ్య సమన్వయం కనిపించడం లేదు. అలాగే ప్రతి విషయానికి ఢిల్లీ నుంచి అనుమతి తీసుకోవాల్సిన దుస్థితి తప్పడం లేదు. అక్కడికి వెళ్లి దర్శనం చేసుకోవడం తప్పడం లేదు. హామీలపై విపక్షాలు నిలదీస్తున్నాయి. కాంగ్రెస్ గట్టిగా మాట్లాడలేని పరిస్థితి
కనిపిస్తోంది. స్వరాష్ట్రంలో పదేళ్లుగా ఎదురే లేదనుకున్న గులాబి పార్టీని ఓడించి, తెలంగాణకు రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఇక అంతే దూకుడుగా రేవంత్ రెడ్డి పాలనలో దూసుకుపోతున్నా..కార్యాచరణలో మాత్రం దాని ప్రభావం కానరావడం లేదు. ఈ క్రమంలోనే సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా సవాలుగా మారుతోన్న వాతావరణ మార్పులను అధిగమించేందుకు రేవంత్ రెడ్డి ఈ దిశగా అడుగులు వేస్తున్నారు. మూసీ పునరుద్ధరణ, సుందరీకరణ ఇందులో ప్రధానమైనది. హైడ్రా ఏర్పాటుతో హడలెత్తించినా..అంతగా ఫలితాలు కానరావడం లేదు. కాలుష్య నియంత్రణ, పర్యావరణ పునరుద్ధరణ, పునరుత్పాదక ఇంధనం తోపాటు తెలంగాణకు పచ్చదనం భవిష్యత్ తరాలకు అందించేందుకు కీలక ముందడుగు వేశారు. పర్యావరణ పునరుద్ధరణలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ముఖ్యమైన ప్రాజెక్టుల్లో సరస్సులు, చెరువుల పునరుద్ధరణ ప్రధానమైంది. ఒకప్పుడు చెరువులకు, సరస్సులకు పెట్టింది పేరైన భాగ్యనగరంలో కబ్జాల కారణంగా చెరువులు, కుంటలు కుదించుకుపోయి, ఉనికిని కోల్పోతున్నాయి. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే హైడ్రా పేరుతో ప్రత్యేక వ్యవస్థను ప్రవేశపెట్టారు. దీంతో చెరువుల్లోని అక్రమ కట్టడాలను పని పడుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరు

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

# శాసనసభ ముందుకు 'భూభారతి' బిల్లు..





తెలంగాణ ప్రభుత్వం నేడు అసెంబ్లీలో కీలక బిల్లును ప్రవేశపెట్టనుంది. కొత్త చట్టాన్ని తీసుకురానుండగా మంత్రి పొంగులేటి సభలో బిల్లును ప్రవేశపెట్టారు. భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూభారతి చట్టం తీసుకొస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో పేదల భూములు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. కొత్త చట్టం అమల్లోకి వచ్చాక ఆ భూములను వెనక్కి తీసుకుంటామన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన రెవెన్యూ చట్టం తీసుకువస్తోంది. భూ దస్త్రాలు, యాజమాన్య హక్కుల చట్టం-2024 పేరుతో న్నే అసెంబ్లీలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బిల్లును ప్రవేశపెట్టారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఆర్వోఆర్-2020ను రద్దు చేసి దాని స్థానంలో భూభారతి పేరుతో తీసుకొచ్చిన బిల్లును మంత్రి సభ ముందు ఉంచారు. భూమి పేదరికాన్ని దూరం చేసి ఆత్మగౌరవంతో జీవించేలా చేస్తుందని.. గ్రామాల్లో భూమి ప్రధాన జీవన ఆధారమని పొంగులేటి అన్నారు. కష్టజీవులను కంటికి రెప్పలా చూసుకునే బాధ్యత ప్రభుత్వాలదని చెప్పారు. 1971లో తెచ్చిన ఆర్వోఆర్ చట్టం 49 ఏళ్లపాటు మనుగడలో ఉందన్నారు. గతంలో తెచ్చిన ధరణి పోర్టల్‌తో కొత్త సమస్యలు తలెత్తాయన్నారు. ధరణితో అనేక మంది ఇబ్బందులు పడ్డ మాట వాస్తవమని సభలో వెల్లడించారు. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని హామీ ఇచ్చామని.. ఇప్పుడు ఆపని చేస్తున్నట్లు చెప్పారు. ధరణి స్థానంలో భూభారతిని తీసుకువస్తున్నామని తెలిపారు. 18 రాష్ట్రాల్లో ఆర్ఓఆర్ చట్టాలు పరిశీలించి భూభారతి తెచ్చామన్నారు. గతంలో అర్ధరాత్రి ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చారని విమర్శించారు. ధరణి పోర్టల్ వల్ల 4 నెలలు రిజిస్ట్రేషన్లు జరగలేదన్నారు. బేషజాలకు పోయి తాము ధరణిని మార్చడం లేదని.. ప్రజా సమస్యల పరిష్కారానికి ధరణి పోర్టల్ రద్దు చేస్తున్నట్లు పొంగులేటి వెల్లడించారు. ఎమ్మెల్యేలు, మేధావులు ఇచ్చిన అంశాలను డ్రాఫ్ట్‌లో పెట్టామన్నారు. మనుషులకు ఆధార్ ఎలాగో.. భూములకు భూదార్ అలా ఉంటుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయంలో ధరణి పేరతో పేదల భూములు దోచుకున్నారని పొంగులేటి ఆరోపించారు. కొత్త చట్టం అమల్లోకి వచ్చాక ఆ భూములను వెనక్కి తీసుకుంటామన్నారు. వాటిని భూములు లేని నిరు పేదలకు ఇస్తామని స్పష్టం చేశారు. భూమి రిజిస్ట్రేషన్ వేళ మ్యుటేషన్ అవకాశాన్ని గతంలో కల్పించారని.. వారసత్వ భూములు కుటుంబానికి వర్తింపు చట్టంలో ఇబ్బందులు తలెత్తాయన్నారు. వారసత్వ ఆస్తులపై అప్పీల్ అథారిటీకి వెళ్లే వెసులుబాటు కల్పించినట్లు చెప్పారు. పరిశీలించి మ్యుటేషన్ చేసే అధికారం ఆర్డీవోకు కొత్త చట్టం కల్పిస్తుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# తెలంగాణ ఆర్టీసీలో కొత్తగా ఉద్యోగాలు..



తెలంగాణ ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. త్వరలోనే సంస్థలో ఉద్యోగాల భర్తీ ఉంటుందని అన్నారు. కొత్తగా 3,039 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. కొత్త బస్సులను సైతం ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందిస్తోన్న సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా జీరో టికెట్ ద్వారా ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నారు. దీంతో బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. ప్రభుత్వం కొత్తగా బస్సు సర్వీసులు కూడా ఏర్పాటు చేసింది. కొన్ని రూట్లలో అదనపు బస్సు సర్వీసులను కూడా నడుపుతోంది. అయితే అదనపు బస్సులకు సరిపడా సిబ్బంది లేకపోవటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

ఈ నేపథ్యంలో ఆర్టీసీలో సిబ్బందిని రిక్రూట్ చేసుకోవాలని యాజమాన్యం భావిస్తోంది. ఇదే అంశంపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పలు వేదికల్లో రిక్రూట్‌మెంట్‌పై అప్డేట్ ఇచ్చారు. తాజాగా.. తెలంగాణ అసెంబ్లీలో ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీపై కీలక ప్రకటన చేశారు. ఆర్టీసీలో కొత్తగా 3,039 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు మంత్రి పొన్నం అసెంబ్లీ వేదికగా వెల్లడించారు. త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఉంటుందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ద్వారా రద్దీ పెరిగిందని అందుకు అనుగుణంగా కొత్త బస్సులను కూడా కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు సిబ్బంది నియామకం ఉంటుందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. ఇక జిల్లా కేంద్రాలకు లింక్ బస్సులను ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. వేములవాడ, ధర్మపురి, కొండగట్టు క్షేత్రాలను కలుపుతూ బస్సుల లింకింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర ఆవిర్భావం సమయంలో 55,000 మంది ఉద్యోగులుంటే, ప్రస్తుతం 40,000 మంది ఉన్నారని చెప్పారు. త్వరలోనే ఖాళీలను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. 15 ఏళ్లు దాటిన బస్సులను స్క్రాప్‌కు పంపిస్తున్నామని మంత్రి పొన్నం సభలో వెల్లడించారు. త్వరలోనే హైదరాబాద్ నగరంతో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రిక్ బస్సులను నడపనున్నట్లు చెప్పారు. మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్ నగరానికి బస్సులను నడపనున్న ట్లు చెప్పారు. జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్ నగరానికి సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సులు నడుపుతామని మంత్రి పొన్నం గతంలోనూ ప్రకటించారు. ప్రభుత్వం చెప్పినట్లుగా కొత్త బస్సు లు, సిబ్బంది నియాకం పూర్తయితే.. బస్సుల్లో రద్దీ తగ్గే ఛాన్స్ ఉంటుంది.



# చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభానికి ముహూర్తం ఫిక్స్..

హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని రైల్వే స్టేషన్లపై ఒత్తిడి తగ్గించేందుకు అత్యాధునిక సదుపాయాలతో చర్లపల్లి రైల్వే టెర్మినల్ అభివృద్ధి చేశారు. ఇది పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాక దూరప్రాంతాలకు వెళ్లే అనేక రైళ్లు ఇక్కడి నుంచే నడపనున్నారు. అత్యాధునిక సౌకర్యాలతో ఎయిర్ పోర్టు తరహాలో చర్లపల్లి రైల్వే టెర్మినల్ అభివృద్ధి చేశారు. విశ్వనగరం హైదరాబాద్ సిగలో మరో మణిహారం చేరేందుకు ముహూర్తం ఖరారైంది. డిసెంబర్ 28వ తేదీన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం కానుంది. రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, మరో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి చేతుల మీదుగా డిసెంబర్ 28న చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం కానుంది. సుమారుగా రూ.430 కోట్ల వ్యయంతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులు చేపట్టారు. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి వంటి ప్రధాన రైల్వే స్టేషన్ల ద్వారా ప్రయాణికుల రాకపోకలు పెరిగాయి. మహానగరం విస్తరిస్తున్న కొద్దీ వచ్చే రైళ్లు, ప్రయాణికుల రాకపోకలతో ప్రధాన రైల్వేస్టేషన్‌లపై ఒత్తిడి నెలకొంటోంది. ఈ నేపథ్యంలోనే వీటిపై ఒత్తిడి తగ్గించాలనే ఉద్దేశంతో శివారు ప్రాంతంలో చర్లపల్లి రైల్వే టెర్మినల్ ఏర్పాటు చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రత్యేకతల విషయానికి వస్తే.. ఇందులో మొత్తం ఆరు ఎస్కలేటర్లు ఉన్నాయి. ఏడు లిఫ్టులు ఏర్పాటు చేశారు. పురుషులు, మహిళలు కూర్చునేలా వేర్వేరుగా వెయిటింగ్ హాళ్లు నిర్మించారు. అలాగే ఓ వెయిటింగ్ ఏరియా కూడా ఉంది. ఇక చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో మొత్తం ఆరు బుకింగ్ కౌంటర్లు ఉన్నాయి. అలాగే టెర్మినల్‌లోని మొదటి అంతస్థులో కెఫెటేరియా, రెస్టారెంట్లతో పాటుగా రెస్ట్‌రూమ్స్ సౌకర్యాలు ఉన్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎగ్జిక్యూటివ్ లాంజ్ ఏర్పాటు చేశారు. ప్రయాణికుల రాకపోకలకు వీలుగా కాన్‌కోర్స్ నిర్మించారు. అలాగే చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో ప్రయాణికులకు ఫ్రీగా వైఫై సౌకర్యం కల్పించనున్నారు. టెర్మినల్ ముందు భాగంలో లైటింగ్ ఏర్పాటుచేశారు. మొత్తం రైల్వే స్టేషనా లేదా విమానాశ్రయమా అనే రీతిలో దీనిని రూపొందించారు. డిసెంబర్ 28వ తేదీ చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం కానుంది. కేంద్ర మంత్రులు దీనిని ప్రారంభించనున్నారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇక్కడి నుంచి పలు రైలు సర్వీసులను నడిపే ఆలోచనలో అధికారులు ఉన్నారు. ఇప్పటికే నడుస్తున్న రైళ్లతో పాటుగా మరో 25 జతల రైళ్లు రాకపోకలు చర్లపల్లి రైల్వేస్టేషన్ మీదుగా రాకపోకలు సాగించనున్నాయి. అలాగే చర్లపల్లి రైల్వేస్టేషన్‌లో పది కొత్త లైన్లు ఏర్పాటు చేశారు. దీంతో మొత్తం 19 లైన్ల సామర్థ్యం ఉంది. ప్రయాణికుల భద్రత కోసం అడుగడుగునా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

# లగచర్ల నిందితులకు భారీ ఊరట..



లగచర్ల ఘటనలో నిందితులకు బెయిల్ లభించింది. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి సహా 24 మందికి భారీ ఊరట దక్కింది. ఈ కేసులో నిందితులుగా వీరందరికీ షరతులతో కూడిన బెయిల్‌ను నాంపల్లి స్పెషల్ కోర్టు మంజూరు చేసింది. పట్నం నరేందర్ రెడ్డికి రూ.50 వేల పూచీకత్తు, ఇతర నిందితులకు రూ.20 వేల పూచీకత్తు సమర్పించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన లగచర్ల రైతుల కేసులో నాంపల్లి స్పెషల్ కోర్టు.. నిందితులకు భారీ ఊరటనిచ్చింది. ఈకేసులో నిందితులుగా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డితోపాటు మరో 23 మందికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో ఇప్పటికే వాదనలు విన్న నాంపల్లి కోర్టు తీర్పును రిజర్వ్ చేయగా.. ఇవాళ నిందితులకు బెయిల్ ఇచ్చింది. పట్నం నరేందర్ రెడ్డితోపాటు కీలక నిందితులుగా ఉన్న సురేష్ సహా ఇతర నిందితులకు బెయిల్ మంజూరు కావడంతో వారు జైలు నుంచి విడుదల కానున్నారు. ఈ కేసులో అరెస్ట్ అయి.. నిందితులు గత నెలరోజులుగా జైలులో ఉన్నారు. కోర్టు తీర్పు నేపథ్యంలో పట్నం నరేందర్ రెడ్డి చర్లపల్లి జైలు నుంచి బయటికి రానున్నారు.

బెయిల్ మంజూరు చేస్తూ నాంపల్లి స్పెషల్ కోర్టు కొన్ని షరతులు విధించింది. పట్నం నరేందర్ రెడ్డికి రూ. 50 వేల పూచీకత్తుపై, మిగతా వారికి రూ. 20 వేల పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేసింది. పట్నం నరేందర్ రెడ్డికి రెండు షూరిటీలు, మిగితా వారికి ఒక షూరిటీ ఉండాలని తెలిపింది. అంతేకాకుండా 3 నెలల పాటు ప్రతీ బుధవారం పట్నం నరేందర్ రెడ్డితోపాటు ఇతర నిందితులు విచారణకు హాజరు కావాలని కోర్టు ఆదేశించింది.

నవంబర్ 11వ తేదీన వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో అధికారులపై స్థానికులు దాడి చేశారు. ఫార్మా పరిశ్రమ ఏర్పాటు కోసం అభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ సహా ఇతర అధికారులు.. లగచర్లకు చేరుకున్న సమయంలో కొందరు వ్యక్తులు కర్రలు, రాళ్లతో అధికారులపై దాడికి దిగారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. పలువురు గ్రామస్తులను అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి ప్రమేయం ఉందనే ఆరోపణలు రావడంతో రంగంలోకి దిగిన పోలీసులు.. ఆయన హైదరాబాద్‌లో మార్నింగ్ వాక్ చేస్తుండగా అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ఇక లగచర్ల ఘటనకు సంబంధించి నాంపల్లి స్పెషల్ కోర్టులో మంగళవారం వాదనలు ముగిశాయి. రైతుల తరపున సోమవారం లాయర్లు సురేందర్‌రావు, జక్కుల లక్ష్మణ్, జి.కిరణ్‌లు వాదనలు వినిపించగా.. మంగళవారం పబ్లిక్ ప్రాసిక్యూటర్ కౌంటర్ దాఖలు చేసి వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న జడ్జి అఫ్రోజ్ అక్తర్.. తీర్పును రిజర్వ్ చేస్తూ బుధవారానికి వాయిదా వేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనులు వినిపిస్తూ ఎలక్ట్రానిక్ సమాచారంతోపాటు లగచర్ల ఘటనకు సంబంధించి కొన్ని ఫొటోలు, వీడియోలు కోర్టుకు అందించారు. వెంటనే జోక్యం చేసుకున్న రైతుల తరపు లాయర్లు.. ఆ ఫోటోల్లో ఉన్న ఒక్కరిని కూడా పోలీసులు అరెస్ట్ చేయలేదని.. ఈ ఘటనకు సంబంధం లేని రైతులు, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారని ఆరోపించారు.

ఇక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు సమర్పించిన ఆధారాల్లో ఒక్కరు కూడా అరెస్ట్ అయి రిమాండ్‌లో లేరని వాదించారు. అయితే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి.. అక్కడ దాడికి పాల్పడిన వ్యక్తితో ఫోన్‌లో మాట్లాడటం, వాట్సాప్‌లో చేసిన చాటింగ్‌లు ఉన్నాయని.. అవన్నీ కోర్టుకు సమర్పించామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. పట్నం నరేందర్ రెడ్డితోపాటు మిగిలిన రైతుల అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారని.. వారికి బెయిల్ మంజూరు చేయాలని రైతుల తరపు లాయర్లు కోర్టుకు విజ్ఞప్తి చేయగా.. అందుకు అంగీకరించిన నాంపల్లి కోర్టు.. తాజాగా బెయిల్ మంజూరు చేసింది.

# తెలంగాణ కొత్త టూరిజం పాలసీ..



తెలంగాణకు భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం, ఉపాధి అవకాశాలు కల్పించే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం కొత్త టూరిజం పాలసీని ప్రవేశపెట్టింది. కొత్త విధానంపై మంగళవారం అసెంబ్లీలో చర్చ జరిగింది. కాగా, కొత్త టూరిజం పాలసీలో భాగంగా మహిళల భద్రతకు పెద్ద పీట వేయనున్నట్లు చెప్పారు. అందుకు ప్రత్యేకంగా పోలీసు యూనిట్లు ఏర్పాటు చేయున్నట్లు చెప్పారు.

రానున్న అయిదేళ్లలో తెలంగాణ పర్యాటక రంగానికి రూ.15 వేల కోట్ల పెట్టుబడులు తీసుకురావడం, అదనంగా మూడు లక్షల మందికి ఉపాధి కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం కొత్త పర్యాటక విధానాన్ని రూపొందించింది. ఈ మేరకు కొత్త పాలసీపై మంగళవారం అసెంబ్లీలో చర్చ జరిగింది. ప్రపంచ దేశాలతో పోటీపడేలా పర్యాటక కేంద్రాల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తామని మంత్రి జూపల్లి వెల్లడించారు. కొత్త ప్రాజెక్టులతో దేశ, విదేశీ పర్యాటకులకు తెలంగాణను గమ్యస్థానంగా మలచడమే తమ లక్ష్యమని చెప్పారు.

రాష్ట్రంలో 'సురక్షిత పర్యాటక' వాతావరణాన్ని సృష్టించే ప్రణాళికలను ప్రకటించారు. పర్యాటకుల భద్రతకు, ముఖ్యంగా టూరిస్టు ప్రదేశాల్లో మహిళలకు ప్రాధాన్యతనిస్తోంది. ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో టూరిస్టులకు భద్రత కల్పించేలా ప్రత్యేక టూరిస్ట్ పోలీసు యూనిట్లు, టూరిస్టు పెట్రోలింగ్ సిస్టంను ఏర్పాటు చేయాలని సర్కార్ యోచిస్తోంది. మహిళా పర్యాటకులకు భద్రత విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా టూరిజం ఫ్రెండ్లీ ఇండెక్స్ ద్వారా భద్రతా ప్రమాణాలను పెంపొందించాలని ప్రభుత్వం భావిస్తోంది. అన్ని పర్యాటక ప్రాంతాలలో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేయాలని కూడా ప్రతిపాదించారు.

ఇక శంషాబాద్ ఎయిర్‌పోర్టు పరిసరాల్లో 1-2 గంటల ప్రయాణ దూరంలో ఐకానిక్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తున్నారు. గోదావరి, కృష్ణానది పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు హౌజ్ బోట్స్, వాటర్ స్పోర్ట్స్, వాటర్ కార్నివల్స్ ఉండేలా 'రివర్ ఫెస్టివల్స్'ను ప్రారంభించాలని భావిస్తున్నారు. వారసత్వ కట్టడాలు, కోటలు, ప్యాలెస్‌లు, సమాధులు, పర్యాటక ఆస్తుల పరిరక్షణ కోసం కార్పొరేట్ సంస్థలు వాటిని దత్తత తీసుకోవడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రీజినల్ రింగు రోడ్డు గుండా డ్రై పోర్టుల అభివృద్ధితో పాటు గ్రీన్ ఫీల్డ్ హైవే నుంచి మచిలీపట్నం పోర్టుతో అనుసంధానం చేయనున్నట్లు చెప్పారు.

పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ ఆధారంగా ఔటర్ రింగ్ ఎగ్జిట్ పాయింట్స్ గుండా లగ్జరీ బ్రాండెడ్ మాల్స్, ఫ్యాక్టరీ ఔట్‌లెట్స్‌ను డెవలప్ చేయాలని చూస్తున్నామన్నారు. రాష్ట్రంలో కొత్త ఐకానిక్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయటం, ఆధ్యాత్మిక ప్రదేశాలు, బౌద్ధ ప్రదేశాలు, టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహిస్తామన్నారు. అన్ని ప్రత్యేక పర్యాటక ప్రాంతాల్లో హెలిప్యాడ్‌లను కూడా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి జూపల్లి వెల్లడించారు. కొత్త టూరిజం పాలసీల అమలుకు కమిటీలు వేయనున్నట్లు చెప్పారు.

# ఈ మహిళలవి నిజంగా 'చావు' తెలివితేటలే..!

రైతు బీమా డబ్బుల కోసం ఇద్దరు మహిళలు తమ భర్తలను బతికుండానే చంపేశారు. వారు చనిపోయినట్లు నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వం ద్వారా రైతు బీమా సొమ్ము రూ.5 లక్షల చొప్పున కాజేశారు. కుల గణన సర్వేలో భాగంగా అధికారులు వివరాలు సేకరించగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఆ భార్యామణులపై కేసులు బుక్ చేశారు. పతియే ప్రత్యక్ష దైవంగా భావించి గతంలో భార్యలు పూజించేవారు. తమ భర్తల యోగక్షేమాల కోసం వ్రతాలు, పూజలు చేసేవారు. భర్త ఆయురారోగ్యాలతో ఉండాలని నోములు నోచేవారు. ఎప్పుడూ ఒకరితో ఒకరు కలిసి జీవించేవారు. సుఖమైనా, దుఃఖమైనా ఒకరితో ఒకరు పంచుకుంటూ కలిసుండేవారు. మూడుముళ్లతో ఏర్పడిన భార్యాభర్త బంధం చివరి క్షణం వరకూ సాగేది. కలలో కూడా భర్తలకు హానీ కలిగించే ఆలోచన వచ్చేది కాదు. ప్రస్తుతంకాలం మారింది. కొందరు భార్యలు బతికుండానే భర్తలను చంపేస్తున్నారు. అటువంటి ఘటన మెదక్ జిల్లా రూరల్ మండలం గుట్టకిందిపెల్లె లో చోటు చేసుకుంది. ప్రభుత్వం అందించే రైతుబీమా సొమ్ము రూ.5 లక్షలు పొందేందుకు ఇద్దరు మహిళలు తమ భర్తలను బతికుండానే చంపేశారు. తమ భర్తలు చనిపోయినట్లుగా ఫేక్ సర్టిఫికేట్లు సృష్టించి లబ్ధి పొందారు. రైతుభరోసా కింద రూ.5 లక్షల చొప్పున ఆ ఇద్దరు మహిళలు స్వాహా చేశారు. మూడేళ్ల క్రితం ఒకరు, ఏడాది క్రితం మరొకరు రైతుబీమా సొమ్ముకోసం చావు తెలివితేటలు ప్రదర్శించారు. తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన కులగణన సర్వేతో వీరి వ్యవహారం బట్టబయలైంది. సర్వేలో భాగంగా కుటుంబసభ్యుల వివరాల నమోదు కోసం అధికారులు వెళ్లినప్పుడు విషయం వెలుగులోకి వచ్చింది. ఆ ఇద్దరు మహిళలు రైతుబీమా కింద లబ్ధి పొందినట్లుగా చెప్పారు. అయితే వారి భర్తలు బతికి ఉండగానే రైతుబీమా సొమ్ము తీసుకున్నట్లు తెలిసింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పిట్ల శ్రీనివాస్, ఎలిగేటి మల్లేశం బతికుండగానే చనిపోయినట్లుగా వారి భార్యలు నకిలీపత్రాలు సృష్టించారు. శ్రీనివాస్ 2021 మే 22న చనిపోయినట్లు అతడి భార్య జ్యోతి అప్పటి పంచాయతీ సెక్రటరీ ప్రభాకర్ నుంచి డెత్ సర్టిపికెట్ తీసుకొన్నారు. అనంతరం ఆ సర్టిఫికేట్‌తో రైతుబీమా డబ్బులు తీసుకున్నారు. 2023 ఫిబ్రవరి 7న మల్లేశం చనిపోయినట్లు అతడి భార్య శేఖవ్వ పంచాయతీ సెక్రటరీ నరేందర్ ద్వారా డెత్ సర్టిపికెట్ పొందింది. అదే ఏడాది ఆమె కూడా రూ. 5 లక్షల రైతుబీమా సొమ్ములు తీసుకుంది. జనరల్ ఇన్సురెన్స్ కింద దరఖాస్తు చేసుకొని మరో రూ.2లక్షల చొప్పున సొమ్మునూ ఆ మహిళలు క్లెయిమ్ చేసుకున్నట్లు తెలిసింది. కుల గణన సర్వేలో విషయం వెలుగులోకి రాగా.. పోలీసులు విచారణ చేపట్టి వారు బతికే ఉన్నట్లు గుర్తించారు. అప్పట్లో రాజ్‌పల్లి క్లస్టర్ పరిధిలో పని చేసే ఏఈవో భార్గవి వారి క్లెయిమ్‌లపై విచారణ చేశారని పోలీసులు గుర్తించారు. ఆ తర్వాతే రైతుబీమాకు ఆమె సిఫారసు చేసినట్లు విచారణలో తేలింది. ఈ మేరకు నిందితులు పిట్ల జ్యోతి, శేఖవ్వలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ భార్యలవి చావు తెలివితేటలంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు.

# త్వరలోనే అకౌంట్లలో డబ్బులు, మంత్రి కీలక ప్రకటన



ఆటో డ్రైవర్లకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. రాష్ట్రంలో ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు ఇవ్వనున్నట్లు మంత్రి పొన్నం అసెంబ్లీలో ప్రకటించారు. నిధుల కొరత కారణంగా ఇప్పటి వరకు డబ్బులు ఇవ్వలేదని.. త్వరలోనే వారిని ఆదుకొని అకౌంట్లలో డబ్బులు జమ చేస్తామని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత బస్సు స్కీం వల్ల ఆటో డ్రైవర్ల జీవితాలు ఆగం అయ్యాయని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా ఆటో డ్రైవర్లు కూడా ఉచిత బస్సు ప్రయాణంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పథకంతో తమ ఉపాధికి గండి పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. త్వరలోనే వారి అకౌంట్లలోకి డబ్బులు జమ చేసేందుకు సిద్ధమైంది. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. ఆటో కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేరుస్తామని అన్నారు. ఆటో కార్మికులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. వారికి ప్రతి సంవత్సరం రూ. 12 ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నప్పటికి ఆర్థిక సంక్షోభం కారణంగా ఇవ్వలేక పోయామన్నారు. త్వరలో ఆటో డ్రైవర్లను తాము ఆదుకుంటామని అకౌంట్లలో డబ్బులు జమ చేస్తామన్నారు. ఆటో డ్రైవర్ల అంశంపై అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కావాలనే రచ్చ చేస్తున్నారని మంత్రి పొన్నం మండిపడ్డారు. ఆర్టీసీ బస్సులు కేవలం బస్తాండ్ల వద్దకు మాత్రమే వెళు న్నాయని.. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి ఆటోలనే ఎక్కుతున్నారని చెప్పుకొచ్చారు. ఇక అసెంబ్లీ ప్రారంభానికి ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆటో డ్రైవర్లకు సంఘీభావం తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోరుతూ.. ఖాకీ చొక్కాలు ధరించి తెలంగాణ అసెంబ్లీకి వచ్చారు. ఆటో కార్మికులను ఆదుకోవాలంటూ గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆటో డ్రైవర్లను ఆదుకోవడంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. ప్రభుత్వ చర్యల కారణంగా రాష్ట్రంలో ఇప్పటివరకు 93 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి ఇస్తామన్న 12వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇదే విషయంపై అసెంబ్లీలో వాయిదా తీర్మానం ఇవ్వగా.. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. వారిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

వేగుచుక్క

# చక్కెర ఫ్యాక్టరీలు తెరవకపోతే "రైతాంగా ఉద్యమం" తీవ్రతరం.






- న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య హెచ్చరిక.

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, డిసెంబర్ 17:**

జిల్లాలో ఉన్న ఎన్ఎస్ఎఫ్, ఎన్సిఎస్ఎఫ్ షుగర్ ఫ్యాక్టరీలని ప్రభుత్వం వెంటనే తెరవాలని, లేదంటే రైతాంగ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య హెచ్చరించారు.

అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని ధర్నా చౌక్ లో రైతులతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం జిల్లాకు చెందిన రెండు షుగర్ ఫ్యాక్టరీలను వెంటనే తెరిపించాలని డిమాండ్ చేశారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలో గల రెండు చక్కర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని, దాని కొరకు సబ్ కమిటీ వేసి కాలాయపన చేస్తూ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. బోధన్ లో ఉన్న నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని వెంటనే ప్రారంభించాలని, షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో ఉన్న రైతులకి చెరుకు పంట వేయడానికి అవసరమైన అడ్వాన్సులు, బోనస్ లు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నగరానికి సమీపంలోని, సారంగాపూర్ లో గల సహకార చక్కెర పరిశ్రమను బెల్లం పరిశ్రమగా మార్చి వెంటనే ప్రారంభించాలని, రైతులకు అవసరమైన ప్రోత్సాహకాలు అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను చేపడుతున్నారని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తెచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన రైతు ఉద్యమానికి ఇచ్చిన లిఖితపూర్వక హామీని విస్మరించిందని అన్నారు. మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని తీసుకువచ్చి రైతుల అప్పులన్నీ మాఫీ చేయాలని, రైతులను రుణ విముక్తి చేయాలని కోరారు. భారత ఆహార సంస్థని విస్తృతపరచాలని డిమాండ్ చేశారు. పంట భూములను పరిశ్రమలకు కేటాయించవద్దని బహుళ జాతి కంపెనీలకు లేదా వాటి ఆశ్రిత బిడ్డలైన అదాని, అంబానీలకు కట్టబెట్టాలని చూస్తుందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని, జిల్లాకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలని డిమాండ్ చేశారు. అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ, వ్యవసాయ అనుబంధ రంగాలకు తగినన్ని నిధులు కేటాయించాలని అన్నారు. గత ప్రభుత్వం గొల్ల కురుమలకు 20 గోర్లు రెండు పొట్టేలుని ఇచ్చారని, అది ఏమాత్రం సరిపోనందున 100 గొర్లు, 5 పొట్టేలు ఇయ్యాలని, పశుక్రాంతి పథకం కింద పాడి రైతుకు 10 గేదెలు ఇవ్వాలని, వీటికోసం ఎస్సీ, ఎస్టీ పాడి రైతులకు 80% మిగతా వారికి 50 శాతం సబ్సిడీ అందించాలని డిమాండ్ చేశారు. వేలాది ఎకరాలలో అసైన్ భూములకు డిజిటల్ పాస్ బుక్ రాక రైతులు రైతుబంధు, బీమా సౌకర్యాలు పొందలేకపోతున్నారని, వెంటనే వాటినీ సర్వే చేసి అర్హులైన వారందరికీ పాసుబుక్ ఇవ్వాలని కోరారు. ధరణి లో ఉన్న లోపాలను తొలగించాలని,

పెండింగ్ ఉన్న రైతులందరికీ డిజిటల్ పాస్ బుక్ లు అందజేయాలని డిమాండ్ చేశారు.

ఈ ధర్నా కార్యక్రమంలో రైతు నాయకులు ఎఫ్ పి ఓ చైర్మన్ మచ్చర్ల నాగయ్య, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టీ సాయి రెడ్డి, ఉపాధ్యక్షులు బి.సాయిలు, పర్వయ్య, అగ్గు ఎర్రన్న, దేవన్న, టి.కృష్ణ గౌడ్, డి.బన్సీ, మార్క్స్, బాబురావు, శ్రీనివాస్ రెడ్డి, ప్రగతిశీల మహిళా సంఘం

జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల అరుణ, సుప్రియ వేల్పూర్ లక్ష్మి, ఐఎఫ్టియు నాయకులు సూర్య శివాజీ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఒలింపిక్ సంఘ బాధ్యులకు సన్మానం.



**వేగుచుక్క న్యూస్:హైదరాబాద్**

లాల్ బహదూర్ స్టేడియంలోని ఒలింపిక్ భవనంలో నూతనంగా ఎంపికైన రాష్ట్ర ఒలింపిక్ సంఘము అధ్యక్ష, కార్యదర్శులు జితేందర్ రెడ్డి, మల్లారెడ్డి, కోశాధికారి సతీష్ గౌడ్ లను నిజామాబాదు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి పూల గుచ్చాము ఇచ్చి శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలింపిక్ అధ్యక్షులు మాట్లాడుతూ ఈ రోజు బాధ్యతలు స్వీకరించిన ఒలింపిక్ సంఘ అధ్యక్ష, కార్యదర్శిని, కోశాధికారి ని సన్మానిచడం జరిగిందని, క్రీడాలా అభివృద్ధి కీ కృషి చేయాలని జిల్లా, నియోజక వర్గ పరిధిలో అన్ని సౌకర్యాలతో స్టేడియయాలు నిర్మించాలని, జిల్లా కేంద్రాలలో కోచ్ లను భర్తీ చేయాలని సూచించారు. జిల్లా కేంద్రం లోని కలెక్టర్ మైదానని తొందరగా నిర్మించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో క్రీడలకు సరైన సౌకార్యలు లెకున్న అంతర్జాతీయ క్రీడాకారులు వున్నారని, మరిన్ని సౌకర్యాలు కల్పిస్తే జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో రాణిస్తారని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమం లో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి జగదీష్ యాదవ్, తెలంగాణ అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్, జిల్లా సెపక్ తక్రా కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాధరి సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఏడాదిలో మహాకుంభమేళా

**అఖారాల పర్యవేక్షణతో కఠిన ఆంక్షలు**

అలహాబాద్: కొత్త ఏడాదిలో కుంభమేళా పలకరించబోతున్నది. అయితే ఇక్కడ మార్గదర్శకాలు ఇప్పుడు చ ర్చగా మారాయి. ప్రయాగ్‌రాజ్ లోని మహా కుంభమేళా మరోసారి వార్తల్లో నిలిచింది. కొత్త సంవత్సరంలో జరగనున్న మహా కుంభమేళా లో సనాతనయేతరుల ప్రవేశాన్ని అఖారా పరిషత్ నిషేధించిన తరువాత, ఇప్పుడు నాగ సన్యాసులు కూడా కొత్త మార్గదర్శకాలను వెల్లడించారు. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. సనాతనేతరులు ఎవరైనా మన సంస్కృతితో ఆటలాడినా లేదా జాతర ప్రాంతంలోకి ప్రవేశించినా వారిని పట్టుకుని కఠిన శిక్షలు వేస్తామని స్పష్టం చేశారు. ఈ సమస్యపై తామే చర్యలు తీసుకోగలమని నాగ సన్యాసులు చెబుతున్నారు. ఇంతకు ముందు కూడా సనాతనేతరులు మహాకుంభంలోకి ప్రవేశించకుండా నిషేధం విధిస్తున్నట్లు అఖారా పరిషత్ ప్రకటించింది. ఇప్పుడు నాగ సన్యాసులు.. అఖారా పరిషత్ ప్రకటనకు మద్దతిచ్చి దాన్ని అమలు చేసే దిశగా గట్టి అడుగులు వేశారు. మహా కుంభమేళాలో పాల్గొనే వారు నుదుటిపై తిలకం,

మణికట్టుపై కాలవ తప్పనిసరి అని.. సందర్శకుల మహా కుంభమేళా ప్రాంతంలోకి ప్రవేశించడానికి ఇవి ఉన్నవారికి మాత్రమే అనుమతించబడతారని స్పష్టం చేసింది. హిందూ మతాన్ని భ్రష్టు పట్టించే ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈ చర్య తీసుకున్నట్లు జునా అఖారాకు చెందిన నాగ సన్యాసి శంకర్ భారతి తెలిపారు. మత స్వచ్ఛతను కాపాడేందుకే ఈ మార్గదర్శకాన్ని అమలు చేశామని చెప్పారు. దీన్ని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైనచర్యలు తీసుకుంటామన్నారు.

# సినిమా సమాజానికి ఉపయోగపడేలా ఉండాలి.

- "దక్కన్ సర్కార్" పోస్టర్ ను ఆవిష్కరించిన లోక్ సత్తా అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ.

**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 17:**


సినిమా సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని లోక్ సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ అన్నారు. బుధవారం కళా ఆర్ట్స్ బ్యానర్ లో కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహించిన నిజామాబాద్ జిల్లాకు చెందిన కళా శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెరకెక్కుతున్న చిత్రం దక్కన్ సర్కార్ పోస్టర్ ని లోక్ సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా సోమాజిగూడ లోని ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ, సినిమా అనేది సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని, ఎన్ని కోట్లు పెట్టి తీసామనేది ముఖ్యం కాదని అన్నారు. హీరోలు ఉంటేనే




సినిమా కాదు, సినిమా అనేది ఎప్పుడు సామాజిక కోణాన్ని ప్రజలకు ఉపయోగపడేలాగా ఉండాలని అన్నారు. ఈ సినిమా టీజర్ చూస్తుంటే నాకు అలానే అనిపిస్తుందని అన్నారు. సినిమాను నిర్మించిన కళ శ్రీనివాస్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

ఎన్నో కోట్లు పెట్టి సినిమాలు తీయడం కాదని, కోట్లు లేకున్నా కంటెంట్ ఉంటే అది ప్రజలకు కనెక్ట్ అవుతుందని ఇందుకు దక్కన్ సర్కార్ సినిమా ని చెప్పవచ్చని అన్నారు. ఈ సందర్భంగా నిర్మాత, దర్శకుడు కళా శ్రీనివాస్ ని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీత దర్శకుడు మల్లిక్ ఏం వి కే, కళా శ్రీనివాస్ ఈ చిత్ర హీరో చాణక్య, సామాజికవేత్త రంగనాయకుల సంతోష్ బాబు పాల్గొన్నారు.

# క్రెడిట్ స్కోరు ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటున్నారా?




క్రెడిట్ కార్డుల్ని వాడే వారి సంఖ్య ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోయిందన్న సంగతి తెలిసిందే. ఈ క్రెడిట్ కార్డు వాడకం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇదే మీ వడ్డీ రేట్లను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే అందుకే మీ క్రెడిట్ స్కోరు ఎంత ఉందో ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటుండాలి. ఇప్పుడు పాన్ కార్డుతో క్రెడిట్ స్కోరు ఎలా చెక్ చేసుకోవాలో చూద్దాం.

ప్రస్తుత రోజుల్లో డెబిట్ కార్డు కంటే క్రెడిట్ కార్డు వాడకం ఎక్కువైంది. అయితే క్రెడిట్ కార్డు వాడే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీనిపైనే మీ క్రెడిట్ హిస్టరీ ఆధారపడి ఉంటుంది. లిమిట్‌లో ఎక్కువ వాడినా, టైంకు బిల్ పే చేయకపోయినా క్రెడిట్ స్కోరుపై ప్రభావం చూపుతుంది. దీనిని బట్టే లోన్లపై వడ్డీ రేట్లు ఆధారపడి ఉంటాయి. మంచి క్రెడిట్ స్కోరు ఉంటే వడ్డీ తక్కువగా పడుతుందని చెప్పొచ్చు. క్రెడిట్ స్కోరు అనేది.. మన ఆర్థిక స్థితిగతుల్ని, రుణాలు తీర్చగలిగే సామర్థ్యాన్ని తెలిపే ఒక కొలమానం అని చెప్పొచ్చు. అందుకే క్రెడిట్ స్కోరును ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవడం ఉత్తమం. దీని ద్వారానే మనం క్రెడిట్ స్కోరు తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోగలుగుతాం. పాన్ కార్డు ద్వారా కూడా సిబిల్ స్కోరు చెక్ చేసుకోవచ్చు.

తొలుత మీ పాన్ కార్డు దగ్గర ఉంచుకోవాలి. దీంట్లో ఉన్న ప్రకారం మీ పేరు, పుట్టిన తేదీ, పాన్ కార్డు నంబర్లను క్రెడిట్ స్కోరు తెలిపే వెబ్‌సైట్లలో నమోదు చేయాల్సి వస్తుంది.

దేశంలో సిబిల్, ఎక్స్‌పీరియన్, ఈక్వీఫాక్స్ వంటి చాలా క్రెడిట్ బ్యూరో సంస్థలు ఉన్నాయి. ఇవి క్రెడిట్ రిపోర్టుల్ని అందిస్తుంటాయి. వీటిల్లో దేన్నయినా మీరు ఎంచుకొని చెక్ చేసుకోవచ్చు. అయితే ఒకటి కంటే ఎక్కువ వెబ్‌సైట్లలో చెక్ చేసుకుంటే ఒక క్లారిటీ వస్తుంది.

# వివాహ బంధంలోకి అడుగుపెట్టారా?



మీకు ఇటీవలే వివాహం జరిగిందా? భవిష్యత్? కోసం ఇప్పటి నుంచే ఆలోచించండి. కొత్త జంట కచ్చితంగా మంచి ఆర్థిక ప్రణాళిక వేసుకోవాలి. మరి కొత్తగా పెళ్లైన వారు తమ భవిష్యత్తు కోసం ఎలాంటి ఆర్థిక పాఠాలు నేర్చుకోవాలో ఓసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. బ్యాచిలర్ జీవితానికి స్వస్తి పలుకుతూ వివాహ బంధంలోకి అడుగుపెట్టారా? నిన్నటి వరకు ఎవరికి వారే అన్నట్లున్నవారు, పెళ్లి తరువాత మనం అనే కొత్త బంధంతో ముందుగు వెళ్లాలి. తమ భవిష్యత్తు కోసం తీసుకునే నిర్ణయాల్లో ఇద్దరూ భాగస్వాములు కావాలి. భార్యాభర్తలు ఇద్దరూ ఒక మంచి అవగాహనతో ఆర్థిక ప్రణాళిక వేసుకోవాలి. అప్పుడే భవిష్యత్ బంగారుమయం అవుతుంది. భవిష్యత్ కోసం ఆర్థిక ప్రణాళిక వేసుకోవడం తప్పనిసరి.

వాస్తవానికి పెళ్లయిన వెంటనే డబ్బు గురించి మాట్లాడటం కాస్త ఇబ్బందిగా ఉంటుందని చెప్పవచ్చు. కానీ, డబ్బుల విషయంలో ఎలాంటి మొహమాటానికి తావులేదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. భార్యాభర్తల మధ్య ఆరోగ్యకరమైన ఆర్థిక చర్చ.. వారి బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందంటున్నారు. అందుకే వివాహ బంధంలోకి అడుగు పెట్టిన కొత్త జంట.. ఆర్థిక విషయాలపై తమ జీవిత భాగస్వామి అభిప్రాయాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలి.


భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు, పెట్టుబడులు, జీవిత లక్ష్యాల విషయంలో వ్యక్తుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండడం సహజం. కాబట్టి కొత్తగా పెళ్లైనవారు తమ అభిప్రాయాలను సమన్వయం చేసుకునే ప్రయత్నం చేయాలి. ఎలాంటి ఆర్థిక ప్రణాళిక వేసుకుంటే.. భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందో నిర్ణయించుకోవాలి. వాస్తవానికి ఒక జంటగా ఆర్థిక లక్ష్యాలను నిర్దేశించుకోవడం తొలి రోజుల్లో కాస్త ఇబ్బందే. వ్యక్తిగత, ఆర్థిక లక్ష్యాలు భిన్నంగా ఉండవచ్చు. అందుకే భాగస్వామితో మీ లక్ష్యాల గురించి స్పష్టంగా చెప్పాలి. అలాగే మీ భాగస్వామి అభిప్రాయాలు సైతం అడిగి తెలుసుకోవాలి. అందులో ఇద్దరికి మధ్య ఉమ్మడిగా ఉన్న వాటిని ఒక చోట రాసి పెట్టుకోవాలి. ముఖ్యంగా సొంత ఇల్లు కొనడం, విహార యాత్రలకు వెళ్లడం, పదవీ విరమణ కోసం పొదుపు, తొందరగా పదవీ విరమణ లాంటి లక్ష్యాల గురించి చర్చించుకుని, ఒక పటిష్టమైన ప్రణాళిక వేసుకోవాలి.

కొత్త జీవితం ప్రారంభమైన వెంటనే ఆదాయం, అప్పులు, ఖర్చులు, వ్యక్తిగత అలవాట్లు తదితర ఆర్థిక అంశాలపై చర్చించేందుకు చాలా మంది సంకోచిస్తారు. కానీ ఆర్థిక విషయాలను నిజాయితీగా చర్చించుకోవాలి. నిజాయతీగా ఉండటం వల్ల దంపతుల మధ్య పరస్పర విశ్వాసం పెరుగుతుంది. అలాగే మీరు ఆర్థికంగా ఎక్కడున్నారో తెలుసుకోవడం సాధ్యమవుతుంది. సురక్షితమైన భవిష్యత్‌ను నిర్మించుకునేందుకు వీలు కలుగుతుంది. ఖర్చు చేసే విషయంలో వ్యక్తుల మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది. ఒకరు సేవింగ్స్ చేస్తే.. మరొకరు దుబారా ఖర్చులు చేస్తుంటారు. అలాగే ఒకరికి పెట్టుబడులపై అవగాహన ఉంటే.. మరొకరికి పొదుపు చేయడంపై దృష్టి ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో దంపతులు తమ మధ్య సమన్వయం సాధించడం చాలా అవసరం. వాస్తవానికి ఒక వ్యక్తి బలం, మరో వ్యక్తి బలహీనతను దూరం చేయగలగాలి. అప్పుడే ఆర్థిక విషయాలపై మెరుగైన నియంత్రణ సాధించేందుకు వీలవుతుంది. ఫలితంగా భవిష్యత్ ఆర్థికంగా బాగుంటుంది.

# దుమ్మురేపుతున్న స్టాక్ మార్కెట్లు..

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు దుమ్మురేపుతున్నాయి. గత రెండు సెషన్లలో నష్టపోయిన సూచీలు ఇవాళ మళ్లీ రికార్డు స్థాయి లాభాల్లోకి వెళ్లాయి. సెన్సెక్స్ ఒక దశలో ఇవాళ ఏకంగా 1000 పాయింట్లకుపైగా పెరిగింది. అయితే ఇదే క్రమంలో ఒక స్టాక్ గత మూడేళ్ల కాలంలో అదిరిపోయే రిటర్న్స్ అందించింది. ఏకంగా 400 శాతానికిపైగా పెరగడం విశేషం. ఆ స్టాక్ గురించి తెలుసుకుందాం.

స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయి లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఇటీవల డిసెంబర్ ఆరంభంలో దూసుకెళ్లిన సూచీలు గత రెండు ట్రేడింగ్ సెషన్లలో నష్టపోయిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు మళ్లీ ఇవాళ భారీగా పెరిగాయి. ఈ వార్త రాసే సమయంలో బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 1000 పాయింట్లకుపైగా పెరిగి 70 వేల 600 మార్కు సమీపంలో ఉంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 270 పాయింట్ల లాభంతో 21 వేల 200 మార్కు వద్ద ఉండటం విశేషం. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచిన నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు పుంజుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఐటీ స్టాక్స్ దూసుకెళు _న్నాయి. అయితే మార్కెట్ల



లాభనష్టాలతో సంబంధం లేకుండా ఒక స్టాక్ పరుగులు పెడుతోంది. నమ్ముకున్న ఇన్వెస్టర్లకు లాభాల పంట పండించింది. గత 3 సంవత్సరాల వ్యవధిలోనే ఏకంగా 400 శాతానికిపైగా రిటర్న్స్ అందించింది. ఆ స్టాక్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఇదే కెవాల్ కిరణ్ క్లాతింగ్ లిమిటెడ్ స్టాక్. ఈ మల్టీబ్యాగర్ స్టాక్ షార్ట్ టర్మ్‌లోనే మతిపోగొట్టే ప్రాఫిట్స్ అందించింది. దీంట్లో డబ్బులు పెట్టిన ఇన్వెస్టర్ మంచి లాభాలు అందుకున్నాడని చెప్పొచ్చు. గత మూడేళ్లుగా స్థిరంగా లాభాలు అందిస్తోంది. సరిగ్గా 3 సంవత్సరాల కిందట ఈ స్టాక్ ధర రూ. 153.30 వద్ద ఉండగా.. ఇప్పుడు ఏకంగా రూ. 790 లెవెల్స్‌కు చేరింది. అంటే ఏకంగా 417 శాతం వరకు పెరిగింది. ఈ లెక్కన మూడు సంవత్సరాల కిందట ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే ఇప్పుడు వారి సంపద రూ. 5.16 లక్షలకు చేరింది. ఈ స్టాక్ ఆల్ టైం హై చూస్తే గనుక ఏకంగా 4068 శాతం పెరగడం విశేషం. అప్పుడు రూ. 19 షేరు నుంచి రూ. 790కి చేరింది. కెవాల్ కిరణ్ కంపెనీ విషయానికి వస్తే ఇది మెన్స్‌వియర్‌పై ఎక్కువ దృష్టి సారించింది. కిల్లర్, ఇంటిగ్రిటీ, లామన్ వంటి బ్రాండ్స్ దీనివే. ఇటీవలి సెప్టెంబర్ త్రైమాసికంలో ఈ కంపెనీ మంచి ప్రదర్శన కనబరిచింది. రెవెన్యూ ఏకంగా 16 శాతం పుంజుకుంది. కంపెనీ నికర లాభం రూ. 50 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఇదే త్రైమాసికంలో ఇది రూ. 39 కోట్లుగా ఉండేది.

# లాభాలే కాదు ఈ నష్టాలూ ఉంటాయి..

మీ క్రెడిట్ కార్డును యూపీఐతో లింక్ చేయాలనుకుంటున్నారా? అయితే కొన్ని విషయాలు ముందే తెలుసుకోండి. యూపీఐతో క్రెడిట్ కార్డు లింక్ చేయడం ద్వారా లాభాలతో పాటు కొన్ని ప్రతికూల అంశాలూ ఉన్నాయి. కొన్నిసార్లు ఇబ్బందులు పడాల్సి రావొచ్చు. ఆ వివరాలేంటో ఓసారి పరిశీలిద్దాం.

డిజిటల్ పేమెంట్లను ప్రోత్సహించటంలో భాగంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపీఐ)తో క్రెడిట్ కార్డులను సైతం లింక్ చేసుకునేందుకు అనుమతించింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. రూపే క్రెడిట్ కార్డులు వాడుతున్నవారు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చు. ఇప్పటికే చాలా బ్యాంకులు రూపే క్రెడిట్ కార్డుల వినియోగదారులకు యూపీఐతో లింక్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటనలు చేశాయి. అయితే, ఇలా యూపీఐతో క్రెడిట్ కార్డు లింక్ చేసుకోవడం ద్వారా ప్రయోజనాలే కాదు.. కొన్ని ప్రతికూలతలూ ఉన్నాయి. అవేంటో కచ్చితంగా తెలుసుకోవాలి.

లాభాలు.. బ్యాంకు ఖాతాలో డబ్బులుంటేనే యూపీఐ చెల్లింపులు చేయొచ్చు. ఆర్‌బీఐ నిర్ణయంతో రూపే క్రెడిట్ కార్డును యూపీఐతో లింక్ చేసి క్రెడిట్ లిమిట్ వరకు పేమెంట్లు చేయొచ్చు. తిరిగి చెల్లించేందుకు కొంత సమయం ఉంటుంది. సాధారణంగా క్రెడిట్ కార్డు చెల్లింపులపై రివార్డు పాయింట్లు వస్తాయి. డెబిట్ కార్డు ద్వారా జరిపే యూపీఐ పేమెంట్లకు ఎలాంటి రివార్డులు ఉండవు. అదే క్రెడిట్ కార్డు ద్వారా యూపీఐ చెల్లింపులపై రివార్డు పాయింట్లూ పొందొచ్చు. మీ చేతిలో ఫోన్ ఉంటే చాలు చెల్లింపులు చేయొచ్చు. ప్రతిసారీ కార్డును వెంట పట్టుకెళ్లాల్సిన అవసరం ఉండదు. పాయింట్ ఆఫ్ సేల్ (%ూూా%) కార్డు స్వైప్ మెషిన్లు లేని




చిన్న దుకాణాల్లోనూ యూపీఐ ద్వారా క్రెడిట్ కార్డులను వినియోగించుకోచ్చు. యూపీఐ ద్వారా జరిపే చిన్న చిన్న పేమెంట్లు కూడా బ్యాంక్ స్టేట్‌మెంట్‌లో దర్శనమిస్తాయి. అదే క్రెడిట్ కార్డు ద్వారా చేస్తే.. బ్యాంక్ స్టేట్‌మెంట్ క్లియర్‌గా ఉంటుంది. క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్‌లో మాత్రమే నమోదవుతాయి. ప్రతికూలతలు.. మాస్టర్, వీసా వంటి నెట్‌వర్క్‌లపై పనిచేసే క్రెడిట్ కార్డులను యూపీఐతో లింక్ చేసుకునే అవకాశం లేదు. కేవలం రూపే క్రెడిట్ కార్డులకు మాత్రమే ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. ఇలా యూపీఐతో క్రెడిట్ కార్డు ద్వారా ట్రాన్సాక్షన్లపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధిస్తారు. వ్యాపారులపై దీని వల్ల అదనపు భారం పడుతుంది. అంటే యూపీఐతో జత చేసిన క్రెడిట్ కార్డు చెల్లింపులపై వ్యాపారులు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఈ తరహా పేమెంట్లను వారు స్వీకరించటాని కి నిరాకరించవచ్చు. వ్యక్తిగత యూపీఐ ఐడీని ఉపయోగించే చిన్న వ్యాపారాలకు క్రెడిట్ కార్డ్‌లతో యూపీఐ లావాదేవీల పేమెంట్లు సాధ్యం కాదు. బ్యాంక్ ఖాతాలో నగదు లేకపోయినా క్రెడిట్ కార్డులను వినియోగించుకోవచ్చు.